

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం, 23 ఆగస్టు 2025

8 పేజీలు


## అభివృద్ధి - సంక్షేమ ఫలాలతో

# సంతోషంగా ఉన్న ప్రజలు

**- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పార్థసారధి**





**చాట్రాయి,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి, ప్రజలంతా అభివృద్ధి, సంక్షేమ, ఫలాలు అందుకొంటూ ఎంతో సంతోషంగా జీవిస్తున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమం,వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనింపచేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. చాట్రాయి మండలంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పార్థసారధి పాల్గొన్నారు. ముందుగా చాట్రాయి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బ్యాంకు ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేతకానితనంతో రాష్ట్రంలో అభివృద్ధిని అధోగతిపాలు చేసిందని 10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు.

- తరువాయి 2లో..

## మట్టి వినాయకుడిని పూజించి

# పర్యావరణాన్ని కాపాడాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మరియు స్పేస్‌స్వచ్ఛంద సంస్థ రూపొందించిన" పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమం"కు సంబంధించిన గోడపత్రికలను,కరపత్రాలను జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని,దీనిని దృష్టిలో ఉంచుకొని పర్యావరణానికి హితము చేసే మట్టి వినాయకులతోనే చవితి పండుగను జరుపుకోవాలని కోరారు. పర్యావరణహితమైన మట్టి వినాయకులను తయారు చేసేందుకు ప్రభుత్వపాఠశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అవగాహన కలిగించేందుకు ప్రతి పాఠశాలలో వినాయక చవితికి వినియోగించే పత్రి,తదితర విషయాలను తెలిపేలా గోడ పత్రికలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లా కాలుష్యనియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర రావు మట్టి వినాయకులతో పూజించడం, పత్రిని ఉపయోగించడం ద్వారా కలిగే ప్రయోజనాలపై ఇప్పటికే జిల్లా అంతట కళా జాతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పేస్ ఎన్జీవో ప్రెసిడెంట్ గోపిశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ మావుళ్ళమ్మ గుడి ఆదివారం బజార్ నందు సోమ, మంగళవారాల్లో మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణలో జిల్లా కాలుష్య

- తరువాయి 2లో..

# ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం

**- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్,ఎమ్మెల్యే కామినేని హాజరు**





**కైకలూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ రాష్ట్రన్యాయశాఖ మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎండి.ఫరూక్‌తో కలిసి కైకలూరు టౌన్‌లో పలు చోట్ల పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కామినేని మాట్లాడుతు తమ ఆహ్వానం మన్నించి నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి ఫరూక్ కి స్వాగతం తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి స్మశాన వాటిక ,షాదిఖానా పరిశీలించారు. అనంతరం సీతారామ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు తెలిపిన సమస్యలను ఎమ్మెల్యే కామినేని మంత్రికి తెలియజేశారు. బర్రెయల్ గ్రౌండ్‌కి నూతన ప్రహరీగోడ నిర్మాణం,నియోజకవర్గ నాలుగు మండలాలలో షాధికానా ఏర్పాటు,ఇతర సమస్యలపై వివరించారు. మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించి, కూలంకుషంగా చర్చించి అన్ని సమస్యలను పరిష్కరిస్తాం అని తెలిపారు.

- తరువాయి 2లో..

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గారపాటి చౌదరి..



**విజయవాడ / ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ శుక్రవారం ప్రకటించిన నూతన రాష్ట్ర కమిటీలో గారపాటి సీతారామాంజనేయ చౌదరిని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గారపాటి చౌదరి ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ ఈ ఉన్నత పదవిని కేటాయించింది. ఏలూరులోని అంబికా ఫ్లవర్స్‌లో రాష్ట్ర అధ్యక్షుని పర్యటన సన్నాహక సమావేశం జరుగుతున్న సమయంలోనే విజయవాడలో రాష్ట్ర కమిటీ ప్రకటన వెలువడింది. ఈ విషయం తెలిసిన

- తరువాయి 2లో..

# జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడికి తెలియజేసారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై అన్నిజిల్లాల కలెక్టర్లతో మంగళవారం సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించారు. ఈసందర్భంగామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదన్నారు. సాగుకు సరిపడా ఎరువులను అన్ని జిల్లాల్లోనూ రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ ఎరువులు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. రాష్ట్రంలో ఎరువుల కృత్రిమ సృష్టించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు అవసరమైన ఎరువులు, డిఏపి నిల్వలు ఉన్నాయని,

- తరువాయి 2లో..

# రాష్ట్రంలో 6 గ్యాస్, పెట్రోల్ బ్లాకుల గుర్తింపు

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** గత 5ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 6 గ్యాస్,పెట్రోల్ బ్లాకులు గుర్తించినట్టు కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్‌గోపి వెల్లడించారు. రాష్ట్రంలోనూ, దేశ వ్యాప్తంగా పెట్రోలు,గ్యాస్, హైడ్రో కార్బన్ సహజవనరుల అన్వేషణలో సాధించిన పురోగతిపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ గురువారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం

- తరువాయి 2లో..

# ఘనంగా పద్మవిభూషణ్ మెగాస్టార్ 70వ పుట్టినరోజు వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదిన వేడుకలను ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజై కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ సినీ రంగంలో తనకంటూ ముద్ర వేసుకుని నటనలో ఎంతో ఉన్నత స్థాయికి కష్టపడి ఎదిగి ఎందరికో, స్ఫూర్తినిస్తున్న వ్యక్తి పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి . సినీ రంగంలోనే గాక సేవా రంగంలోను మొదటగా గుర్తొచ్చేది మెగా ఫ్యామిలీ అని అన్నారు. ప్రమాదవశాత్తు రక్తమందక ఎంతోమంది మరణానికి గురవుతుంటే, అటువంటి మరణాలు మరల పునరావృతం కాకుండా ఉండాలని రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేయించి, ఎంతోమంది అభిమానుల చేత రక్తం దానం చెయ్యాలని వారిలో స్ఫూర్తిని కల్పించిన వ్యక్తి డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళా శ్రీనివాస్, నగర అధ్యక్షులు వీరంకి పండు, నాయకులు సరిది రాజేష్, గౌరీ శంకర్, ఏలూరు మెగా ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు మారం హనుమంతరావు (అను), మెగా అభిమానులు శానం శ్రీ రామకృష్ణ మూర్తి,పి.జగన్, ఈదుపల్లి పవన్, డి.పెదబాబు, కట్టా ఆది, నరేష్,కోమాకుల శ్రీను, దోసపర్తి రాజు, అరవింద్, కళ్యాణ్ మరియు భారీ సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో యువకుడి మృతి





## 108 వాహనం నిర్లక్ష్యంగా నడపడంతో మృతి చెందాడంటూ ఆందోళన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎదురు ఎదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఈఘటన కామవరపుకోట మండలం ఆడమిల్లి ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన తర్వాత కాలం చెల్లిన 108 వాహనంలో గాయపడిన వ్యక్తిని తరలించడంలో జాప్యం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అతను మార్గమధ్యంలో మృతి చెందాడని మృతుడి బంధువులు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం రాత్రి ఆందోళన చేపట్టారు. మృతుడికి న్యాయం జరిగే వరకూ తాము ఆందోళన కొనసాగిస్తామని బంధువులు తెలిపారు.

# చిరంజీవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్, కొత్తపల్లి





**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను శుక్రవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ కేక్ కట్ చేసి అభిమానులతో పంచుకున్నారు. ఈ వేడుకల్లో జక్కం బాబ్జి, పోలిశెట్టి శ్రీనివాస్,కోటిపల్లి సురేష్,కోపల్లి శ్రీనివాస్,దేశినీడి గంగాధర్ ,డివి సత్యం, పోలిశెట్టి సాంబ, చెనంశెట్టి నాగు, పిల్ల శ్రీహరి తదితర మెగా అభిమానులు, నియోజకవర్గ జనసేన,టిడిపి,బిజెపి నాయకులు,జనసేన వీర మహిళలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మెగా జన్మదిన వేడుకలో పాల్గొని కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి ఆపదలో ఉన్న వారికి ఎన్నో సందర్భాల్లో ఆపన్న హస్తము అందించారని అన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేయడం వల్ల వేలాది మంది ప్రాణాలు కాపాడారన్నారు.

# ముదునూరు సొసైటీ అధ్యక్షునిగా దాసరి అప్పన్న ప్రమాణ స్వీకారం





పెంటపాడు,మేజర్ న్యూస్ : పెంటపాడు మండలం,ముదునూరు సొసైటీ అధ్యక్షుని, సభ్యుల, ప్రమాణస్వీకారాలు. ముదునూరు వీ–కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.

బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, తాడేపల్లిగూడెం బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, తాడేపల్లిగూడెం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ వీర వెంకట సత్యనారాయణ, జనసేన పట్టణ అధ్యక్షులు, వర్తనపల్లి కాశి, గొర్రెల శ్రీధర్ విచ్చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎంతో కాలంగా పార్టీలో సేవలందిస్తున్న దాసరి అప్పన్నకు సముచిత స్థానం లభించిందని కొనియాడారు. సొసైటీల అభివృద్ధికి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ ఆదేశానుసారం నడుస్తానని అప్పన్న తెలియజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమ ఫలాలతో సంతోషంగా ఉన్న ప్రజలు

మొదటిపేజి తరువాయి

కార్యదక్షత, నిబద్ధత, అభివృద్ధి దార్శినికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడునాయకత్వంలో రాష్ట్రంలో మళ్ళీ అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. రాష్ట్రంలో 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు, 4, 500 కోట్ల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లు వేశామని, అయినప్పటికీ ఇంకా చేయవలసి ఉందన్నారు.

సహకార సంఘాలు రుణ అర్హత కార్డులు కలిగిన కౌలు రైతులకు పంట రుణాలు అందించాలని, అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యానవన పంటలు, మత్స్యకారులు, పాడిపశువుల రైతులకు రుణాలను అందించాలని, అదేవిధంగా చేతివృత్తుల వారికి వారి కుటుంబాల అభివృద్ధికి ఉపాధి అవకాశాలకు రుణాలు అందించాలని మంత్రికోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కృష్ణ జిల్లా కే.డి.సి.సి. బ్యాంకు చైర్మన్,మాజీ మంత్రి, ఎన్.రఘురాం, సొసైటీ చైర్మన్,టి.రాంబాబు,అప్కాబ్‌చైర్మన్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, కూటమి నాయకులు కార్యకర్తలు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

మొదటిపేజి తరువాయి

నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు, ఏఈ ఎస్.రమేష్,ఎన్.వెంకటరమణ,స్పేస్ఎన్జీవో ప్రెసిడెంట్ గోపిశెట్టి మురళీకృష్ణ,జిల్లా అటవీ శాఖ అధికారి ఆశా కిరణ్,జివిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి వై.దోసి రెడ్డి,నరసా పురం ఆర్డీవో దాసిరాజు, తదితరులు ఉన్నారు.

## ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం

మొదటిపేజి తరువాయి

సమావేశం అనంతరం కైకలూరు పెద్ద మసీద్ వద్ద నమాజ్‌లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్‌రావు,నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు,ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు : జిల్లా కలెక్టర్

మొదటిపేజి తరువాయి

ఎటువంటి కొరతా లేదని,ఈ విషయాన్నీ గ్రామా స్థాయిలోని వ్యవసాయాధికారులు రైతులకు తెలియ జేస్తున్నారన్నారు. జిల్లాలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచేవారిపై కేసులు నమోదుచేస్తున్నామని,అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేస్తున్నామని మంత్రికి తెలియజేసారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గారపాటి చౌదరి..

మొదటిపేజి తరువాయి

వెంటనే బీజేపీ నాయకులు, కార్యకర్తలు గారపాటి చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కొయ్యలగూడెంకి చెందిన బొల్లిన నిర్మల కిషోర్‌కూడారాష్ట్రఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.

## రాష్ట్రంలో 6 గ్యాస్, పెట్రోల్ బ్లాకుల గుర్తింపు

మొదటిపేజి తరువాయి

ఇచ్చారు. చమురు, గ్యాస్ కోసం గత 5ఏళ్లలో దేశవ్యాప్తంగా మొత్తం 124 బ్లాకులలో అన్వేషణ చేపట్టగా, 54బ్లాకులలో గ్యాస్,పెట్రోల్ నిల్వలను గుర్తించినట్లు, అందులో 6 బ్లాకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుర్తించినట్లు మంత్రి తెలిపారు. 2020–21 నుండి 2024–25 మధ్య జరిగిన ఈ అన్వేషణ ద్వారా 182.7 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురు నిల్వలు ఆయా బ్లాకుల్లో ఉన్నట్లు గుర్తించారు. అయితే, ఈ చమురు, గ్యాస్ సహా హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఎటువంటి ఖర్చు చేయదనీ, వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు, కాంట్రాక్టర్లు వారి స్వంత ఖర్చుతోనే ఈ అన్వేషణ చేపడతారని మంత్రి స్పష్టం చేశారు.

# నూజివీడులో ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**– బస్టాండ్ సెంటర్‌లో మెగా అభిమానుల కోలాహలం**



**నూజివీడు,మేజర్ న్యూస్ :** సమాజం పట్ల బాధ్యత కలిగి సాధ్యమైనంతమేర సేవా కార్యక్రమాలు చేపట్టాలనే మెగాస్టార్ చిరంజీవి ఆశయసాధనకు అభిమానులు పునరంకితులు కావాలని బిజెపి సీనియర్ నాయకులు,మెగా ఫ్యామిలీ అభిమాని మల్లెపూడి రాజశేఖర్ అన్నారు. శుక్రువారం చిరంజీవి 70 వ పుట్టినరోజు వేడుకలను స్థానిక బస్టాండ్ సెంటర్ లో జనసేన నాయకుడు బజారు దుర్గాప్రసాద్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు బాణా సంచా మోతలతో కోలాహలం చేశారు. మిఠాయులు పంచుకున్నారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజశేఖర్ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి చిరంజీవి సేవా నిరతిని కొనియాడారు. ఆయన పిలుపు నందుకుని లక్షలాది అభిమానులు రక్తదానం యజ్ఞంలో భాగస్వామ్యులై బాధితులకు ప్రాణదానం చేయటం స్ఫూర్తి దాయకమన్నారు. సినీరంగంలో స్వయంకృషితో అగ్రస్థానానికి చేరుకున్న చిరంజీవి వర్థమాన కళాకారులకు మార్గదర్శకుడైయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బజారు దుర్గాప్రసాద్,గిరి హరీష్,సూరిశెట్టి కుమారస్వామి, లటికే సురేష్,గిరి ఉదయ్ కుమార్, వంకాయల వరప్రసాద్, కర్రేడ్డి నాగేశ్వరరావు (నాగు) ఆటో డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, పసుపులేటి రమేష్ పెద్దసంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగం పై భీమడోలు పంచాయతీలో విచారణ



**భీమడోలుమేజర్ న్యూస్ :** భీమడోలు గ్రామ పంచాయతీలో 6 నెలల కాలంలో రూ.1 కోటి రూపాయలకు పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామానికి చెందిన కొత్తపల్లి చంద్ర మౌళి అనే వ్యక్తి జిల్లా అధికారులకు, పంచాయతీరాజ్ కమీషనర్ కు తోపాటు ఇతర నిఘా సంస్థలకు పిర్యాదులు చేశారు. రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులు సారథ్యంలో డిఎల్పిఓ తోబాటు ఒక అధికార బృందం శుక్రవారం గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. విచారణాధికారులు పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విచారణాధికారులు పంచాయతీ రికార్డులను పరిశీలించారు.

## సుఖశాంతులతో,అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేకపూజలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీపద్మ శ్రీనివాసరావుతెలిపారు. మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుగ్గిరాల బాలరామ తల్లి అమ్మవారికి మహిళా భక్తులు శుక్రవారం శ్రావణమాసం చివరి శుక్రవారం కాబట్టి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి సర్పంచి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ధర్మకర్త మండల చైర్మన్ మండల రామకృష్ణ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ఆగిరిపల్లి మండల పరిసర ప్రాంత గ్రామాల్లో పాడి పంటలు వర్ధిల్లాలని,రైతుల కష్టానికి తగిన ఫలితం సిద్ధించాలని, గ్రామాలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి న్నట్లు తెలిపారు. అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించి భక్తి ప్రపత్తులు సాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సాయి,ధర్మకర్తల పాలకమండలి సభ్యులు, శ్రావణమాసం చివరి శుక్రవారం కావడం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## వరలక్ష్మి వ్రతంపూజ అష్టలక్ష్మిలను పూజించినట్లే



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** వరలక్ష్మీ వ్రతం పూజ చేస్తే అష్టలక్ష్ములను పూజించినట్లేనని ఆ వ్రతం వ్రతాలు నోములు అందిస్తాయని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్ అన్నారు. శుక్రవారం వంకా వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం నందు శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా సామూ హిక వరలక్ష్మి వ్రతాలు చేశారు. ఈ వ్రతాలులో మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు అష్టలక్ష్మిలు వలే అలంకరణ చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ఎంఎస్ సుబ్రహ్మణ్యం,వికామేశ్వరి, కేగౌరి శ్రీ, లక్ష్మి, వై రాజేశ్వరి అమల, వై భారతి,కుర్సం రామలక్ష్మి,వేదిత దేవి, కృష్ణకుమారి, లక్ష్మీ, వేదుల జనార్దన్ రావు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన చిన్న వెంకన్న ఆలయంలో అత్యంత వైభవముగా శ్రావణమాసం చివరి శుక్రవారం ఉదయం అనివేటి మండప ఆవరణలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవముగా నిర్వహించారు.ముందుగా అనివేటి మండప ఆవరణలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి విశేష సుగంధ భరిత పుష్ప మాలికులతో అలంకరించారు. వేదికపై లక్ష్మి దేవి అమ్మవార్ని ఉంచి అర్చకులు పూజల నిర్వహించి హారతులు ఇచ్చారు.ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి దంపతులు పాల్గొన్నారు.అనంతరం వరలక్ష్మి వ్రత కథ ను అర్చకులు క్లుప్తంగా వివరించారు.

ఈ క్రమంలో 3వేల మంది మహిళలు పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.వారికి పూజ ద్రవ్యాములు దేవస్థానం వారు ఉచితముగా అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు సేకరించారు.మధ్యాహ్నం శ్రీ ఒకుళ మాత నిత్యాన్నదాన సదనము నందు ఉచిత అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.

## చిన్న వెంకన్న సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి దంపతులు శుక్రవారం ఉదయం విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలుకి స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పిం చారు.అనంతరం ఆలయ డిఈఓ భద్రాజీ స్వామివారి జ్ఞాపికను అందించారు.ఈ క్రమంలో ఏఈఓ నటరాజరావు ఆలయ సిబ్బంది ఉన్నారు

## నూజివీడు డివిజన్ విద్యా శాఖ అధికారిగా సుధాకర్



**నూజివీడు,మేజర్‌న్యూస్:** నూజివీడు డివిజన్ ఉపవిధ్యాశాఖాదికారిగా పాటిబండ సుధాకర్ శుక్రవారం పదవీ భాద్యతలు చేట్టారు.ఈ సందర్బంగా నూజివీడు సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ జోన్ ప్రెసిడెంట్ ఎస్ లక్ష్మి, సెక్రటరీ సుగుణ రావు, ట్రెజరర్ డి సతీష్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పి రవీంద్ర, స్వప్న, ఆలీఖాన్, వెంకటేశ్వరరావు, మంజుల వాణి, సరళ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగా కేవీఎస్ఆర్ రామాంజనేయులు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** జిల్లా ఉప విద్యాశాఖాధికారి గా కెవిఎస్ఆర్ రామాంజనేయులు శుక్రవారం ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. ఆయన నిడదవోలు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ,నిడదవోలు మండల విద్యాశాఖధికారీగా, తాజాగా ఇక్కడ ఉప విద్యాశాఖధికారి గా పూర్తి అదనపు బాధ్యతను అప్పగించారు. తాడేపల్లిగూడెం ఏంఈవోలు హనుమ,జ్యోతిలతో పాటు పలువురు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వచ్చి రామాంజనేయులును కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## మెగాస్టార్ జన్మదిన వారోత్సవాలలో ప్రత్యేక పూజలు



**నర్సాపురంరూరల్, మేజర్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని చిట్టవరం గ్రామంలో స్థానిక అంజానాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో గ్రామంలోని మదన గోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జక్కం బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు చిన్నారులకు పంచారు.అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, కొప్పిరెడ్డి హరిబాబు, గ్రంధి శ్రీను,పైడికొండల కృష్ణ, పోలిశెట్టి బాబి, జడ్డు సత్తిబాబు, చల్లా భాస్కర్, నక్క శ్రీను, కర్రా సూరిబాబు, కర్రా శ్రీను, చిట్టినాయుడు, మేకల కుమార్, కర్రా తేజ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాస్‌ల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు

**– ఎంపీ మహేష్‌కు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్**



**దిల్లీ/ ఏలూరు,మేజర్ న్యూస్:** కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాస్‌ల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోకసభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ.60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45శాతం రాయితీకి సమానం అని,రూ.100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ.55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాల దివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు,విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని,ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు తపన చౌదరికి శుభాకాంక్షలు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి "తపన చౌదరి" నియమం కావడంతో జీలుగుమిల్లి బిజెపి శ్రేణులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయనను జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ తపన చౌదరి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీని గ్రామస్థాయికి తీసుకువెళ్లిన నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. సాధారణ కార్యకర్త నుంచి నాయకుడి వరకు అందరికీ సముచిత స్థానం కల్పిస్తూ తపన చౌదరి నడిచారని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆయన చేసిన సేవలకు భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడం వారికి సమచిత స్థానం కల్పించిందని అన్నారు. తపన చౌదరి నాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి పార్టీ మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తపన చౌదరికి పోలవరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం వెంకటలక్ష్మి, జిల్లా నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్, పులగం సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గుడ్ల రాంబాబు నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో మండలంలోని సీతారాం పురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో అమరావతి క్వాంటం వ్యాలి హ్యాక్ థాన్ -2025లో బాగంగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గురు శుక్రవాం ఆన్లైన్లో అవగహన సదస్సు నిర్వహించారు. గోవా బిట్స్ పిలాని ఆచార్యులు ఇంద్రాక్షిరాయ్ చౌదరి, అటల్ ఇంకుబేషన్ సెంటర్ సీఈఓ డాక్టర్ చంద్రమౌళి క్వాంటం కంప్యూటింగ్ పై అవగాహన కల్పించారు.

ఈ పోటీలకు 30 బృందాలను ఎంపిక చేశారు. విద్యార్థులు తయారు చేసే ప్రాజెక్ట్ లను కమిటీ పరిశీలించి రెండు ఉత్తమ ప్రాజెక్ట్ లను ఎంపిక చేసి సెమీ ఫైనలకు ఎంపిక చేస్తుందని కార్యక్రమ సమన్వయ కర్త ఏ 1 అండ్ యం యల్ విభాగాదిపతి డాక్టర్.బొమ్మ రామ కృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమములో కళాశాల ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి కె.వి.స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీ హరి ప్రిన్సిపాల్ డా. ఎస్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ.గోపిచంద్ వివిధ శాఖల విభాగతిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



**నరసాపురంరూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ ( మై భారత్) పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగామై భారత్ పశ్చిమ గోదావరిజిల్లా జిల్లా యువ అధికారి సుంకర రాము,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ కొండవీటి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, ఆరోగ్య శాఖ ఇన్‌ఛార్జ్ డాక్టర్ రజిత్ కుమార్,డిఆర్‌డిఏ (సహాయక ప్రాజెక్ట్ డైరెక్టర్) నాగ భూషణ్ నాయుడు, యన్ యస్ యస్ ప్రోగ్రామ్ యూనిట్-1, 2 ప్రోగ్రాం ఆఫీసర్లు వి. మాణిక్యాల రావు,యం వి కృష్ణ మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. శశి కాలేజీ, బి.ఐ.ఇ.టి కాలేజీ, వై.ఎన్ కాలేజీ, డి.ఎన్.ఆర్ కాలేజీ,ఎ.ఎస్.ఎన్.ఎమ్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**– 100 మంది గర్భిణీ స్త్రీలకు బాల వర్ధక ప్రోటీన్ పంపిణీ**



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగామండల జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం మార్టేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో సుమారు వంద మంది గర్భిణీ స్త్రీ లకు బాల వర్ధక ప్రోటీన్ పౌడర్ డబ్బాలను పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమం లో వెలగలేరు సొసైటీ ఛైర్మన్ బొక్కా నాగేశ్వరరావు, మహిళా సంఘం అధ్యక్షులు సీతా వెంకట నాగ లక్ష్మి,మీరా రెడ్డి, జనసేన నాయకులు కోయ వెంకట కార్తీక్, షేక్ అలీ,బయ్యే బాలాజీ, తోరం వెంకన్నబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ





**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** వేలేరుపాడు మండలంలోని వరద బాధిత కుటుంబాలకు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ ప్రజలకు నిత్యావసర వస్తువులు, కాయగూరలు అందించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేలేరుపాడు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు 3100 కేజీల కాయగూరలు అందించారు. ఉల్లిపాయలు 1150 కేజీలు, బంగదుంపలు 1195 కేజీలు,టమాటాలు 500 కేజీలు,పచ్చి మిరపకాయలు 250 కేజీలు అందించారు. వరద సహాయక కేంద్రాల వద్ద త్రాగునీరు, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకున్నారు. వరద సహాయక కేంద్రాల వద్ద పారిశుద్ధ్యం ఉండేలా చర్యలు తీసుకున్నారు. , దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు.

## 'తెలుగు బిడ్డ'కు చంద్రబాబు మద్దతు ఇవ్వాలి

**– యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోళ్ళ పవన్ కుమార్**



**నూజివీడు, మేజర్ న్యూస్:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజకీయాలకు సంబంధం లేని న్యాయకోవిధుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ఇండియా కూటమి రాజ్యంగాన్ని సంరక్షించే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టారని, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం తెలంగాణ గడ్డ మీద స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ప్రారంభించారని, ఆ తెలుగు గడ్డ నుండి దేశ ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపాల్సిన బాధ్యత చంద్రబాబుకి ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోళ్ళ పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కూడ తెలుగు బిడ్డ వెంకయ్యానాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు పార్టీలకు అతీతంగా సహకరించారని, స్వర్గీయ ఎన్టీఆర్ కూడ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రధాని అభ్యర్థిగా పీవీ నరసింహారావు నంద్యాల నుండి ఉప ఎన్నికలలో పోటీ చేసినప్పుడు ఆయనకి గౌరవం ఇచ్చి తెలుగు వాడు దేశ ప్రధాని అవుతున్నాడని టీడీపీ నుండి అభ్యర్థిని పోటీ పెట్టలేదని వివరించారు. మళ్లీ ఇప్పుడు తెలుగు వాడు అత్యునత స్థాయిలో కూర్చునే అవకాశం వచ్చిందని తెలుగు జాతి కోసం నేను నిలబడతాను అని పదే పదే మీరు చెబుతూ ఉంటారు జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గెలుపుకి బాధ్యత వహించాలని ఆయన గెలుపు తెలుగు జాతికి, దేశానికి చాలా అవసరమని పవన్ కుమార్ విజ్ఞప్తి చేసారు.

# 3న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఏలూరు పర్యటన

**– విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి పిలుపు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సారధ్యం యాత్రలో భాగంగా సెప్టెంబర్ 3న ఏలూరుకు వస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను ప్రతి బీజేపీ కార్యకర్త విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి పిలుపునిచ్చారు. ఏలూరు అంబికా ఫ్లవర్ హాల్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన సన్నాహక సమావేశం శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పివిఎల్ మాధవ్ తొలిసారి ఏలూరు జిల్లాకు పర్యటనకు వస్తున్న నేపథ్యంలో సీనియర్ నాయకులు, బూత్,గ్రామ,మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయవలసిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ మూడో తేదీ ఉదయం చాయ్ పే చర్చ కార్యక్రమం, ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి సుఖీభవ కళ్యాణ్ మండపం వరకు భారీగా శోభాయాత్ర, అనంతరం సుఖీభవలో నిర్వహించే బిజెపి జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొంటారని గారపాటి చౌదరి అన్నారు. బిజెపి కార్యకర్తలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డ్ మెంబర్ గా, సర్పంచ్ గా, ఎంపిటిసి, జడ్పిటిసి గా పోటీ చేయడానికి ఎన్డీఏ కూటమి తరపున అవకాశం అడగాలంటే రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేయటం ద్వారా జిల్లాలో బిజెపి బలం నిరూపణ చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబికా కృష్ణ,శరణాల మాలతిరాణి, కొరళ్ళ జ్యోతి సుధాకర కృష్ణ, కట్నేని కృష్ణ ప్రసాద్, అశోక చక్రవర్తి వర్మ , నూజివీడు ఎఎంసి చైర్మన్ కుంపటి అరుణ, ఏలూరు ఎఎంసి వైస్ చైర్మన్ నడపన వాణి భాస్కర్, వివిధ మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎంసి పాఠశాలలో కలర్స్ డే వేడుకలు





**పెదవేగి, మేజర్ న్యూస్:** పెదవేగి లో ఉన్న ఎస్ఎంసిస్కూల్ నర్సరీ విద్యార్థుల కలర్స్ డే సెలబ్రేషన్ శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూకే నుండి వచ్చిన విదేశీయులుగా పాల్గొన్నారు. విదేశీయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భారతీయ సంస్కృతి, బిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించేలా ఉన్నదని ప్రశంసించారు. పెన్ని అండ్ షూ మాట్లాడుతూ పిల్లలలో కలర్స్ మీద అవగాహనకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలియచేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్లీనంగా ఉండే ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని, ఇందుకు సహకరించిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన టీచర్స్ ని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి స్కూల్ ప్రిన్సిపాల్ చుక్కా అవినాష్ రాజు,యూకే నుండి విచ్చేసిన ట్రేసీ, షూ, కార్మెన్, పెన్ని, నర్సరీ టీచర్స్ భారతి, ప్రమీల, వెన్నెల, యామిని, దీపికా, సునీత, రమ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం వల్ల విప్లవాత్మక మార్పులు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలంలోని పదికడిమి గ్రామంలో శుక్రవారం గ్రామ రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై డ్రోన్ పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎల్డిఎం నీలాద్రి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు పొందవచ్చునని రైతులకు వివరించారు.సిహెచ్ గ్రూపుకి వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై ఇచ్చిన డ్రోన్‌కు ఏపీజీబీబ్యాంకు ద్వారా 780000 లోన్ ఇవ్వడం జరిగింది అన్నారు.ముందు ముందు రైతులకు అందుబాటులో ఉంటూ ఏ విధమైన సేవలు చేయడానికి అయినా మేము ముందు ఉంటామని తెలిపారు. రైతులు కు బ్యాంకింగ్ సేవలను ఏ విధంగా వాడుకోవాలో వాళ్లకు వివరించారు .పెదకాడిమి సర్పంచి కోసరాజు బలరామకృష్ణ చౌదరి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో వస్తున్న నూతన పరికరాలను,నూతన మార్పులను అందరూ ఆహ్వానించి వ్యవసాయాన్ని సులభతరం,లాభతారంగా చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం డి. నీలాద్రి , ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆర్ఎం శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు , కొప్పాక గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## ఐదు, పది, పదహారు వయస్సు కలిగిన పిల్లలకు టీకాలు

**– ఎం.ఈ.ఓ.–2 ఉంగరాల నాగేశ్వరరావు**



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఐదు, పది, పదహారు వయస్సు కలిగిన పిల్లలకు టీకాలు వేయించాలని మండల ఎం.ఈ.ఓ. 2 ఉంగరాల నాగేశ్వరరావు అన్నారు.మల్లిపూడి మోడల్ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం మల్లిపూడి ఆరోగ్య ఉపకేంద్ర ఏఏఎం వైద్య ఆరోగ్య సిబ్బంది సిహెచ్ఓ/ఎం ఎల్ హెచ్ పి , మోహన్ కృష్ణ , ఎ ఎన్ ఎం. మహాలక్ష్మి, ఆశా వర్కర్ ప్రశాంతి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం. ఎం.రంగనాథ రెడ్డి, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం పర్యవేక్షించారు.పెనుమంట్ర, ఆలమూరు, మార్టేరు పి.హెచ్.సి.ల పరిధిలోని అన్ని గ్రామాల హెల్త్ సెంటర్స్ సిబ్బంది పాఠశాల ల్లో చదివే పిల్లలకు కోరింత దగ్గు, ధనుర్వాతం రాకుండా డి.టి., టి.డి. టీకాలు వేయించడం జరిగిందని స్థానిక వైద్యాధికారి డాక్టర్ సత్తి సంతోష్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకను కొయ్యలగూడెం మండలం మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు మేడిన కన్నయ్య ఆధ్వర్యంలో గణపతి సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. జోనల్ కమిటీ అధ్యక్షులు చొడి పిండి సుబ్రహ్మణ్యం విచ్చేయగా ముఖ్యఅతిథిగా మండల జనసేన అధ్యక్షులు తోట రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల నుంచి వృద్ధుల వరకు చిరంజీవి అంటే తెలియని వారు లేరని,సినీ రంగాన్ని అభివృద్ధి చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నటుడు చిరంజీవిఅని అన్నారు.సినీ రంగంలోనే కాకుండా ఐ బ్యాంకు, బ్లడ్ బ్యాంక్,కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు ఆక్సిజన్ సిలిండర్ పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో యువతను ఆదర్శంగా ఉంటూ యువతను సేవా కార్యక్రమాల వైపు ఆకర్షించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేవారు అని అన్నారు అనంతరం జన సైనికుల మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంగిరెడ్ల మేగల దేవి సీనియర్ నాయకులు తాడికొండ మురళి మంచాల నాయుడు మధు నక్క బాబి సంకు మధుబాబు సాయి, కుసి మంచి శ్రీనివాస్

## మడికట్లలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** వరద ముంపు ప్రాంతాల నుండి వరద సహాయ కేంద్రాలలోని బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం పలు చర్య లు తీసుకుంటోంది. దాచారం ఆర్అండ్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన వరద సహాయక కేంద్రంలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్య లేకుండా ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నారు. కుక్కునూరు మండలం మడికట్ల గ్రామంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కాయగూరలు రెవిన్యూ, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, నివాసిత ప్రాంతాల ప్రత్యేక సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి అందిస్తున్నారు. సహాయక చర్యలను జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి పర్యవేక్షిస్తున్నారు.ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కుక్కునూరు మండలంలోని వివిధ గ్రామాలకు 1100 కాయగూరలు అందించారు. ఉల్లిపాయలు 350 కేజీలు, బంగాళాదుంపలు 355 కేజీలు,టమాటాలు 250 కేజీలు, పచ్చి మిర్చి 250 కేజీలను ప్రజలకు అందించారు.

# విద్యార్థి కుటుంబానికి శ్రీ సూర్య విద్యా సంస్థ రూ.70వేలు వితరణ



**నరసాపురం, మేజర్ న్యూస్ :** సూర్య విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి గట్టెం ముక్తేశ్వరరావు వేములదీవి ప్రాంతం చిన్నలంకలో ఇటీవల జరిగిన ప్రమాదంతో మరణించారు. ముక్తేశ్వరావుతండ్రి కృష్ణా రావు గతంలోనే మరణించగా తల్లి చిన్న వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు, మేనేజ్మెంట్ వారు గణేష్ ముక్తేశ్వరకు గుర్తుగా వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా నిలిచారు.సుమారు 70వేలు రూపాయలను సేకరించి ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చే తల్లి కుమారికి శుక్రవారం అందజేశారు. విద్యార్థులలో ఇటువంటి సేవా కార్యక్రమం ఉండడం ఎంతో అభినందన విషయం అని నాయకర్ అన్నారు. గణేష్ ముక్తేశ్వరరావు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియ జేసారు.సూర్య విద్యాసంస్థల కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ బ్రహ్మాజీ మాట్లాడుతూ కళాశాల స్థాయి నుండి సేవా కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనడం తోటి వారికి సహాయ పడాలని ఆలోచనతో ముందుకెళ్ళడం విద్యార్థి దశలోనే అలవర్చుకోవడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన,టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'భాష్యం ఒలంపస్ ది స్పోర్ట్స్ సాగా 2025-26' లోగో ఆవిష్కరణ







**పెనుగొండ,మేజర్ న్యూస్:** స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో శుక్రవారం నాడు భాష్యం విద్యాసంస్థల "భాష్యం ఒలంపస్-ద స్పోర్ట్స్ సాగా 2025-26" గ్రాండ్ లోగో లాంచ్‌లో భాగంగా ముఖ్యఅతిథులుగా నేషనల్ బాస్కెట్ బాల్ ప్లేయర్, యూనివర్సిటీ స్పోర్ట్స్ ఛాంపియన్, రిటైర్డ్ హెచ్‌ఎం చిర్ల చిన్న సూర్యనారాయణ రెడ్డి (బిఎస్సి.ఎమ్.పి.ఎడ్), పెనుగొండ ఎస్సై కొప్పిశెట్టి గంగాధరం ముఖ్య అతిథులుగా పాల్గొని లోగోను ఆవిష్కరించారని, విద్యార్థులు అంతా అథ్లెటిక్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ ఆటల ప్రదర్శనతో చూపరులను అలరించారని, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ,తద్వారా వారిని అన్ని రంగాలలో ముందుంచాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ప్రారంభించామని, జాతీయ క్రీడా దినోత్సవం ఈనెల 29న పాఠశాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించబడతాయని తర్వాత జోనల్ స్థాయిలో,ఫైనల్‌గా సెంట్రల్ లెవెల్‌లో మూడు స్థాయిలలో పోటీలు నిర్వహించ బడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, చాలామంది విద్యార్థుల తల్లిదండ్రుల్లో నేను గమనించింది ఏంటి అంటే, ఆటలు ఆడితే పిల్లలు పాడై పోతారు.అల్లరిగా ఉంటారు అని. కానీ కేవలం ఇదొక అపోహ మాత్రమే అన్నారు. అనంతరం ఎస్సై గంగాధర రావు గారు మాట్లాడుతూ కార్పొరేట్ విద్య అంటేనే ఎల్లప్పుడూ పిల్లల్ని మానసికంగా ర్యాంకుల కోసం చదువు చదువు అంటూ విద్యా ప్రమాణాలపై మొగ్గు చూపుతూ ఉంటారు. కానీ భాష్యం విద్యాసంస్థలు అందుకు విభిన్నంగా అందరికంటే విభిన్న పంథాని ఎన్నుకుని, విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు మానసిక శారీరక దృఢత్వాన్ని ఇవ్వడానికి ఇటువంటి ఆటల కార్యక్రమాలను నిర్వహిస్తూ అటు విద్యలోనూ ఇటు క్రీడల్లోనూ విద్యార్థులను ముందుకు నడిపిస్తున్న భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్య రామకృష్ణకి నా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 2న జరిగే బిజేపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన జయప్రదం చేయాలి

**– జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి**

**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** స్థానిక మందుల వర్తక సంఘ భవనంలో శుక్రవారం పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన బిజేపి పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి,పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జి,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట గంగరాజు,పట్టణ ఇంచార్జి పులపర్తి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లా డుతూ సెప్టెంబర్ 2న జరగబోయే సారద్యం కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. పట్టణ నూతన కార్యవర్గానికి అభినందనాలు తెలిపారు.ఉపాధ్యక్షులుగా కొణిజేటి గుప్తా,బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి,పోలిశెట్టి నాగేశ్వరరావు,పసుపులేటి నందబాబు, నాగలక్ష్మి,ప్రధాన కార్యదర్సులగా చెరుకూరి శ్రీనివాస్, మల్లవోలు సురేష్,కార్యదర్సులుగా చందాని లక్ష్మీనారాయణ, ఇనుకొండ శేషాద్రి,పాటపత్రి గోపాలకృష్ణం రాజు,శ్యామల గౌరీ,ట్రెజరర్‌గా బైలా శ్రీధర్ లను,కార్యవర్గ సభ్యులుగా జోగి సింహాచలం,బూరా కిషోర్,గోటేటి రామాంజనేయులు,పడవల ఉమాశ్రీనివాస్,దూడే హరనాధ్,ముద్దాల



సోమేశ్వరరావు,కోటారి ఎవాన్, పితాని సత్య నారాయణ, బెల్లంకొండ నరసింహారావు, కే వి ఎస్ పవన్ ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జక్కంపూడి కుమార్,అల్లూరి పద్మావర్మ,గవర పవన్ నాయుడు,వేరుకొండ దుర్గాప్రసాద్,అడ్డల మూర్తి,బొక్కా నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు,

# రెండో రోజుకు చేరిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు






– విజేతలను ప్రశంసించి, సత్కరించిన ఏపీ ఎన్ఐటి డీన్ జిఆర్‌కె శాస్త్రి

పెంటపాడు, మేజర్ న్యూస్ : ఆరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలు రెండవ రోజుకు చేరాయి. శుక్రవారం వ్యక్తిగత,జంట పోటీలు నిర్వహించారు. వ్యక్తిగత విభాగంలో భాగంగా ట్రెడిషనల్ యోగాసన, ఫార్వార్డ్ బెండ్ ఇండివిడ్యువల్, బ్యాక్వర్డ్ బెండు ఇండివిడ్యువల్, ట్విస్టింగ్ ఇండివిడ్యువల్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఐదు రకాల వయస్సు విభాగాలలో జరిగిన పోటీలలో మహిళలకు పురుషులకు వేరువేరు పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలలో 23 జిల్లాల నుంచి యోగ సాధకులు పాల్గొన్నారు. ఇప్పటివరకు యోగాసనాలలో ప్రతిభ కనబరిచిన 24 మంది విజేతలను ప్రకటించారు. వీరందరికీ ఏపీ ఎన్ఐటి డీన్ జిఆర్కేశాస్త్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో పలువురు వక్తలు యోగాసనాల ప్రాముఖ్యతను ఆరోగ్యానికి ఏ విధంగా ఉపకరిస్తున్నయో తెలియజేశారు.

రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక, సహాయ కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి మల్లికార్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, కాంపిటేషన్ మేనేజర్ కరిబండి రామకృష్ణ, నిర్వహణ డైరెక్టర్ రాఘవేంద్ర, అరా ఫౌండేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అపర్ణ ప్రసాద్, బోగవిల్లి రాజా, లయన్ ఎల్ ఐ సి మూర్తి, లక్ష్మీనారాయణ, బాలగోపాల రామాంజనేయ రాజు, సుభద్ర, ద్వారంపూడి భాను ప్రసాద్, మల్లికార్జున రావు, సుజాత, రేణుక, నున్న రాంబాబు, నున్న నాగేశ్వరరావు, సూరిబాబు యోగా బృందం పాల్గొన్నారు.

## గాంధీ మైదానంలో జనసేన అక్రమ ఆక్రమణ

**– ఎమ్మెల్యే బడేటికి డిసిసి అధ్యక్షులు రాజనాల ఫిర్యాదు**



**ఏలూరు,మేజర్న్యూస్ :** స్థానిక పడమటి వీధిలో వున్న గాంధీ మైదానంలో మహాత్మ గాంధీ విగ్రహాల పక్కన జనసేన పార్టీ గ్లాస్ గుర్తుతో స్తూపం నిర్మించి ఆ ప్రాంతంలో అక్రమణకు పాల్పడ్డారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు తెలిపారు.ఈ విషయాన్నీ స్థానిక శాసన సభ్యులు బడేటి రాధకృష్ణయ్య ద్రుష్టికి తీసుకువచ్చారు.ఈ విషయం పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ,మూర్తి,మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## నీట మునిగిన పుష్కర ఘాట్లు





**యలమంచిలి, మేజర్న్యూస్:** గోదావరి నదికి వరద ఉధృతి పెరగడంతో శుక్రవారం యలమంచిలి మండలంలోని పుష్కర్ ఘాట్లన్నీ పూర్తిగా నీట మునిగాయి. మండలంలోని దొడ్డి పట్ల అబ్బి రాజుపాలెం, లక్ష్మీ పాలెం, చించినాడ పుష్కర్ ఘాట్లు గోదావరి నదికి వరద ప్రవాహం పోటెత్తడంతో పూర్తిగా మునిగిపోయాయి. లంక గ్రామాలు పెదలంక,కనకాయలంక,యలమంచిలంక,బాడవ తదితర గ్రామాలు జలదిగ్బంధం అయ్యాయి. కనకాయలంక గ్రామం లో సుమారు 100 మంది విద్యార్థులు అంబేద్కర్ కోనసీమ జిల్లా చాకలి పాలెం,రాజోలు వైపు వివిధ పాఠశాలలకు వెళ్తుంటారు.కనకాయ లంకలో కాజ్ వే పూర్తిగా మునిగిపోవడంత అటువైపు వెళ్లే ప్రయాణికులు విద్యార్థులు పడుతున్న పాట్లు వర్ణనాతీతం. చించినాడ బ్రిడ్జి వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో తాసిల్దార్ గ్రంధి పవన్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు,పోలీస్, వైద్య సిబ్బంది ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టారు.

## దివ్యాంగుల పెన్షన్ తొలగించడం సరైన పద్ధతి కాదు




**పాలకొల్లు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ తొలగించడం సరైన పద్ధతి కాదని రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళ విభాగ ప్రధాన కార్యదర్శి, కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మహిళా విభాగం అధ్యక్షురాలు కర్ర జయ సరిత అన్నారు, ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా ఉన్న పెన్షన్లను సదరన్ సర్టిఫికెట్ల మెలికతో తొలగించడం దారుణమన్నారు, 40 శాతం పైన ఉంటేనే దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేస్తామనడం, 40 శాతం లోపు ఉన్నవారికి తొలగిస్తామని చెప్పడం దివ్యాంగుల ఉసురుపోసు కుంటారని ఆమె అన్నారు.4 లక్షల 15 వేలు మందికి అర్హత గల వృద్దులకు,దివ్యాంగులకు పింఛన్లు తీసేయడం పై మండిపడ్డారు, సంపద సృష్టించడం అంటే ఇదేనా, చంద్రబాబు నాయుడు అని ప్రశ్నించారు,జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న అన్నీ కొనసాగిస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి.. ఇపుడు ఈ కోతలు ఏంటి. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా వృద్దులకు,దివ్యాంగులకు. 2019కి ముందు 66 లక్షల 34 వేలు పింఛన్లు ఉంటే 2025 ఆగస్టులో 62.19 వేల మందికి మాత్రమే ఇచ్చారని జయ సరిత అన్నారు, ఇది ఇలా ఉండగా ఎన్నికల మ్యానిఫెస్టోలో బడుగు బలహీన వర్గాలైన బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన చంద్రబాబు ఆ మాట మరిచారని, ఇప్పటికైనా ఆ హామీని నెరవేర్చుకోవాలని ఆమె అన్నారు,

# నేడు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు సిద్ధం కావాలి

– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం,మేజర్ న్యూస్ : ఈ నెల 23న 4వ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్రలో భాగంగా స్వచ్ఛాంధ్రా కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వర్ణాంధ్ర కి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, స్వచ్ఛ్ ఆంధ్ర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వారం డ్రైన్ క్లీనింగ్ ,పారిశుధ్యం ప్రధానాంశంగా తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమల నివారణకు మందులు స్ప్రే చేయడం, నీటి నాణ్యతలను పరీక్షించడం, పాఠశాలల్లో హ్యాండ్ వాష్ పై అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా స్వచ్ఛత పారామీటర్స్ ఆధారంగా ప్రతి జిల్లాకు వివిధ కేటగిరీల కింద ప్రభుత్వం 55 స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అక్టోబర్ 2 తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కె.శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డిఎం అండ్ హెచ్ ఓ జి.గీతాభాయ్, డివిఎంఓ ఎస్.సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు : జిల్లా కలెక్టర్



భీమవరం,మేజర్ న్యూస్ : శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులు వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు మన జిల్లాలోని ఎరువుల పరిస్థితి, పంటల స్థితిగతులను వారికి కలెక్టర్ చదలవాడ నాగరాణి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ లో జిల్లాలో ఇప్పటివరకు 1.93 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు 21,270 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 19,516 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని, దీనిలో 14,191 మెట్రిక్ టన్నులు అమ్మకాలు జరిగాయన్నారు. ప్రస్తుతము మన వద్ద 5,325 మెట్రిక్ టన్నుల యూరియా, 1,142.50 మెట్రిక్ టన్నుల డి ఏ పి , రైతు సేవాకేంద్రాలు, పిఎసిఎస్ లు, డీసీఎంఎస్, ఏపీ మార్క్ఫెడ్, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. ఎరువులను ప్రక్కదారిపట్టించినా, షాపుల్లో ఎరువులతో బాటు ఇతర సరుకులు కొనాలని రైతులను బలవంతం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబర్ మన్నారు స్వామి దేవాలయంలో సహస్రనామార్చన పూజలు



నర్సాపురం, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ ఎంబర్ మన్నారు స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం రాజ నాదవల్లి తాయారల వార్లకు సహస్ర నామార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల వెంకట కృష్ణారావు భక్తులకు లక్ష్మీదేవి పూజ చేసిన కుంకుమ జాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఆలయ ఈవో ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్, అర్చకులు రామ్మోహన్ ఆచార్యులు, శేషాచార్యులు, జగన్నాథం, రామకృష్ణ చార్యులు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు.

# జుత్తిగ గ్రామంలో వైభవంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు



పెనుమంట్ర,మేజర్ న్యూస్: జుత్తిగ గ్రామం శ్రీ సంధ్య జ్యోతి వృద్ధాశ్రమంలో మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని జనసేన నాయకులు, మెగాస్టార్ అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు వెంకట సురేష్ హాజరై వృద్ధులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి సినీ రంగంలోనే కాక, సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. జనసేన ఆధ్వర్యంలో వృద్ధులకు చేయూతనిచ్చే కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.వృద్ధాశ్రమంలో మొక్కలు నాటారు.

చిరంజీవి యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వరికూటి సాయి కిషోర్, నియోజకవర్గ అధ్యక్షులు దార్లంక మారుతీ,ఏఎంసి వైస్ చైర్మెన్ శీలం.బాబీ భాస్కర్, షేక్ అలీ, అడబాల శ్రీనివాస్, మిరియాల శ్రీనివాస్, ప్రసాద్,గొలుగురి శ్రీనివాసరెడ్డి(గుడికాడ శ్రీను), నల్లిమిల్లి నర్సారెడ్డి, కొవ్వూరి సోమి భాస్కరరెడ్డి, తమనంపూడి బ్రమ్మారెడ్డి, వీరవల్లి ఇంద్రయ్య, అమ్మిరెడ్డి,యర్రా రాదేగోపాల్, నరాలశెట్టి వెంకట్, ఏఎంసి డైరెక్టర్స్ సానబోయిన ప్రకాష్, బొరుసు కళ్యాణి, ఎంపీటీసీ కృష్ణకాంత్ తదితరులు,గ్రామ ప్రజలు, వృద్ధాశ్రమ నిర్వాహకులు గుడిమెట్ల రామకృష్ణారెడ్డి జ్యోతి దంపతులు. ఈ కార్యక్రమాన్ని హర్షించడంతో పాటు పాల్గొని విజయవంతం చేశారు.

## అందరికీ ఆదర్శం మెగాస్టార్ చిరంజీవి

– జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు



టి.నరసాపురం,మేజర్న్యూస్ : పద్మ విభూషణ్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు టి.నర్సాపురంలో శుక్రవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులకి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ చిరంజీవి అందరికీ ఆదర్శమని, అయినా ఒక సినిమా నటుడు గానే కాకుండా రక్త దాన%శీ%, నేత్రదాన కార్యక్రమాలు చేపట్టి ఎందరికో ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడే విషయంలో ముందున్నారన్నారు. అంతేకాకుండా చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారాచిరంజీవి జాతీయస్థాయి అవార్డులు పొందడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి మెగా అభిమాని మరీదు వెంకట నాగేశ్వరరావు ప్రసంగించారు. జనసేన నాయకులు నవీన్ జయరాజు, పాలేటి సత్యనారాయణ, గుడిసి శ్రీను,శ్రీకాంత్ తో పాటు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడడమే జనసేవాదళ్ లక్ష్యం

– రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,హేమ శంకర్



ఏలూరు,మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో జనసేవాదళ్ శిక్షణ శిబిరం హనుమాన్ నగర్ ఫ్లాట్లలో జరిగినది. ఈ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర 28వ మహాసభల సందర్భంగా ఒంగోలు నగరంలో 23వ తేదీ జరగనున్న ప్రజా ప్రదర్శన బహిరంగ సభల సందర్భంగా ప్రజా ప్రదర్శనలో అగ్రభాగాన రెడ్ షర్ట్ వాలంటీర్స్ కవాతు చేస్తారని, అందులో భాగంగా ఏలూరు ఏరియా ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చేందుకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు.ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయడానికి ఏలూరు ఏరియా సమితి జనసేవాదళ్ వాలంటీర్స్ కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ చే జిల్లా సమితి అందించిన రెడ్ షర్ట్ వాలంటీర్స్ యూనిఫామ్ ను శిబిరంలో పాల్గొన్న వారికి అందించారు. ఈ శిక్షణ శిబిరంలో ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కూరెళ్ళ నాగ దుర్గా వరప్రసాద్ మెకానికల్ యూనియన్ కోశాధికారి, ఏఐటియుసి నగర నాయకులు కాటూరి శ్రీధర్, ఏరియా కార్యవర్గ సభ్యులు గొర్లె స్వాతి, శాయన అభిలాష్ కుమార్, 16వ డివిజన సభ్యులు ఉప్పులూరి కేశవ రావు, ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ అధ్యక్షులు తమ్మిశెట్టి రమణయ్య, కొండేటి రాంబాబు గొర్లె పూజిత్ సాయి ఉప్పులూరి లక్ష్మి, భవాని,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని నడిచి వెళుతున్న వ్యక్తి మృతి



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ : రోడ్డు పక్కనే నడిచి వెళుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు ఈ ఘటన ద్వారకాతిరుమల మండలం గున్నంపల్లి హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం తెల్లవారు ఝూమున చోటు చేసుకుంది. మృతుడిని హైదరాబాదు లోని శంషా బాద్ ప్రాంతానికి చెందిన చాకలి సతీష్ కుమార్ గా గుర్తించారు. గత కొద్దిరోజుల క్రితం అతను ఇంటి నుండి బయటకు వెళ్లిపోయినట్లు అతని భార్య ద్వారకాతిరుమల పోలీసులకు ఫోన్లో సమాచారం ఇచ్చారు.

# దీనిని రోడ్డు అంటారా?తనిఖీ చేసే వారే లేరా?





**– రూ.2.5 కోట్ల ప్రభుత్వ నిధులు నేల పాలు !**

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:**టి.నరసాపురం మండలం జగ్గవరం, అల్లంచర్ల, కొత్తగూడెం, కామవరపుకోట వైపు వెళ్లే నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి తారు రోడ్ వేసిన గంటన్నర వ్యవధిలో రోడ్డు ఎక్కడికి అక్కడ పెచ్చులు లేచి పోతున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది. ఈ విషయంపై స్థానికులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా కొత్తగూడెం గ్రామానికి చెందిన పెద్దింటి నాగ దుర్గా వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు వైపు చూసిన నాథుడు లేడని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతనంగా సుమారు 8 కిలోమీటర్లు రూ. 2.5 కోట్లతో నిర్మించడం జరిగిందని, అయితేకాంట్రాక్టర్ సరైన వారు లేకపోవడం రెండున్నర కోట్లు బూడిద పాలు అయినాయి అన్నారు.ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు విడిచి ఒక్కసారి నూతనంగా వేసిన రోడ్డు వైపు చూడాలని, అసలు రోడ్డు పోసేటప్పుడు ఏ ఒక్క అధికారి కూడా ఇటువైపు చూడలేదని అన్నారు. ఈ తంతు చూస్తుంటే భారీ స్థాయిలో సొమ్ము చేతులు మారి ఉంటాయనే సందేహం వ్యక్తం చేశారు. ఇటువంటి నాసిరకం రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకొని రోడ్డు పునః నిర్మాణం చేయాలని ఆయన కోరారు.

**– రోడ్డు మరమ్మత్తులు చేస్తాం – ఆర్‌అండ్‌బి డీఇఇ –**

జంగారెడ్డిగూడెం ఆర్ అండ్ బి డిఇఇ సిహెచ్ హరికృష్ణ మాట్లాడుతూ ఈ విషయం నా దృష్టికి కూడా వచ్చిందని, రెండు రోజుల్లో డామేజ్ అయిన దగ్గర తొలగించి మరల కొత్తగా మరమ్మతులు చేస్తామని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ పై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియపరుస్తామని చెప్పారు.

# కేవలం ఒక గంటలోనే రూ.7లక్షల సిఎం సహాయ నిధి

**– ఎల్.ఓ.సీ. పత్రాలు అందజేసిన మంత్రి కొలుసు పార్థసారథి**

**ముసునూరు,మేజర్ న్యూస్:** నిరు పేదల నాణ్యమైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని,డబ్బులు లేక మెరుగైన వైద్యానికి నోచుకోక అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి,అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ముసునూరు మండలంలో ముగ్గురు కుటుంబాలకు గాను 07లక్షల ఎల్. ఓ. సీ. పత్రాలను బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రి,ముసునూరు మండలం, లోపూడి,రమనక్క పేట గ్రామాలకు చెందిన, పి.మహేష్ బాబు, జి, ప్రియాంక, ఎన్,లక్ష్మణరావుల కుటుంబ సభ్యులు తాము ఆర్థికఇబ్బందులు వలన మెరుగైన వైద్యం చేయించుకోలేక బాధపడుతున్నామని, ఏలినవారు అర్థకంగా ఆదుకోవాలని మంత్రి కోరగా తక్షణమే స్పందించి, సుమారు, రూ.07లక్షల ఎల్.ఓ.సీ. పత్రాలు అందజేసారు. లోపూ గ్రామానికి చెందిన,పి. మహేష్ బాబుకి, రూ.3.50లక్షల. రమనక్క పేట గ్రామానికి చెందిన జి, ప్రియాంకాకి, రూ.1.50లక్షల,లోపూడిగ్రామానికి చెందిన,ఎన్,లక్ష్మణరావు కుటుంబానికి, రూ.2లక్షల ఎల్,ఓ.సి.పత్రాలను అందజేసిన మంత్రి. ప్రభుత్వ



ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు.రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధితకుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నమాకుటుంబాన్నిదేవుడిలా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎన్ని దౌర్జన్యాలు చేసినా ఎదుర్కోవటానికి వైసిపి సిద్ధం

**– మాజీమంత్రి పేర్ని నాని,శైలజానాథ్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కవురు శ్రీనివాస్,చంద్రశేఖర్ రెడ్డి,బొమ్మి ఇజ్రాయిల్,డిఎన్ఆర్**



**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొట్టారు అబ్బయ్య చౌదరి నివాసం వద్ద టీడీపీ వైసీపీ వర్గాల మధ్య జరిగిన ఘర్షణ అందరికీ విధితమే అయితే దీనికి సంబంధించి శుక్రవారం కొండల పాలెంలో దెందులూరు వైఎస్ఆర్సీపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బాయి చౌదరి నివాసంలో వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు కార్యకర్తలు నాయకులు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ అక్రమాలు అగత్యాలు హింసకి మొట్టమొదటి నియోజకవర్గంగా దెందులూరు రాజహింస చేయడంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు.ఏలూరు జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ విచారించాలని గతంలో 2009 కి ముందు దెందులూరు గాని , పశ్చిమగోదావరి జిల్లాలో మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడతో పోల్చుకొనా కూడా వ్యవసాయ ఆధారంగా మట్టిని నమ్ముకున్నటువంటి మనుషులు తప్పితే మరొకరికి అవకాశం లేనటువంటి ప్రదేశంగా దెందులూరు ఉండేదని ఈరోజు రౌడీయిజానికి కిరాయికి ఆకృత్యాలు చేసే వారికి దౌర్జన్యాలకు హింసకి మరీ ప్రత్యేకించి పోలీస్ అధికారుల సేవ లేని తనానికి ప్రతిరూపంగా దెందులూరు నియోజకవర్గం మారటం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎన్ని రాజకీయాలు చేసినా వైఎస్ఆర్సీపి కార్యకర్తలు ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. జరిగిన అన్యాయాన్ని జిల్లా ఎస్పీకి వివరించి న్యాయం కోసం పోరాడుతావన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ముఖ్యంగా దెందులూరు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అరాచకాలు దౌర్జన్యాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబంగా ఎవరికి ఆపద వచ్చిన కలిసికట్టుగా నిలబడతామని ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదురుకోవటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. జిల్లా నుంచి వచ్చిన పలువు నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో వైఎస్ఆర్సీపి నాయకులపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు పేర్ని నాని, సాకే శైలజానాథ్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కవురు శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మి ఇజ్రాయిల్, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, ఏపీ ఎన్జీవో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వాసుబాబు,బాలరాజు,పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు జయప్రకాష్ (ఏలూరు), విజయారావు (చింతలపూడి) , నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగే దొంగ అన్న చందంగా అబ్బయ్య చౌదరి వైఖరి

కొండలరావుపాలెం ఘటనపై జిల్లా ఎస్పీకి ఎమ్మెల్యే చింతమనేని ఫిర్యాదు

పెదవేగి,మేజర్ న్యూస్ : కొండలరావు పాలెం ఘటనలో మాజీ ఎమ్మెల్యే కొటారు ఆబ్బాయి చౌదరి కిరాయి మూకలను రంగంలోకి దింపి అలజడి సృష్టించారని,సాక్ష్యాలతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ టీడీపీ, జనసేన నాయకులు జిల్లా ఎస్ పి ప్రతాప్ కిషోర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఘటనలో పాల్గొన్న ఇతర నియోజకవర్గాల నుండి వచ్చిన రౌడీ షీటర్లు, బౌన్సరులు, అల్లరి మూకల ఫోటోలు,పేర్లుతో సహా చూపించి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టప్రకారం తగిన చర్యలు చేపడతామనీ – జిల్లాలో అలజడులు సృష్టించటం, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించం అని, ఇప్పటికే ఈ ఘటనపై చర్యలు చేపట్టామన్నా జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ హెచ్చరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో చింతమనేని మాట్లాడుతూ కొల్లేరు ప్రజల డబ్బు కాజేసి దొంగతనం చేసిన వ్యక్తే దొంగే దొంగ అని నేడు అరుస్తున్నాడు వీధి రౌడీలు, బౌన్సర్లు లకు డబ్బు ఎర జూపి గ్రామాల్లో శాంతిభద్రతలకి విఘాతం కలిగిస్తున్న వైసిపి ఇంచార్జీ అబ్బయ్య చౌదరిపై ఎస్పీకి సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేశామని తెలిపారు. సాఫ్ట్వేర్ ముసుగులో అబ్బయ్య చౌదరి చేసిన క్రిమినల్ నేచర్ బయట పడింది కాబట్టే కనీసం వాళ్ళ స్థానిక వైసిపి కార్యకర్తలు జనం కూడా రావట్లేదని బయట ప్రాంతాల నుంచి రౌడీ షీటర్లను,అల్లరి మూకలను తెచ్చి పెట్టుకున్నారన్నారు.పైగా అతనికి ఏదో నష్టం జరిగినట్టు వైసిపి ఇతర నాయకులు దొంగ



పరామర్శలు చేస్తున్నారు. అని,వచ్చిన వైసిపి వాళ్ళకు చిత్త శుద్ధి ఉంటే, వాస్తవాలు గమనించి కొల్లేరు ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఫించన్లు కోసం మాట్లాడుతున్నావ్. దొంగ సర్టిఫికెట్లు తో వచ్చిన వారికి డాక్టర్లు తీసేశారు.మేము వ్యక్తిగతంగా తీశామా ఎవరికైనా జెన్యూనిటీ ఉండి అర్హత ఉంటే పట్టుకురా. కలెక్టర్ తో మాట్లాడి ఇప్పిస్తాం..అంతే కానీ నీ ఇష్టానుసారం మాట్లాడితే జనం చూస్తూ ఊరుకోరు అని హెచ్చరించారు.సంవత్సరానికి 3 సార్లు చుట్టం చూపుగా ఉండే నీకు అసలు స్థానిక సమస్యలు మీద మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు.నువ్వు చేసిన నేరాలు ఘోరాలు తెలుసుకుని జనం మద్దతు



ఇవ్వటం లేదని, క్లబ్బులో బారుల్లో, జిమ్ములో పనిచేసే వాళ్ళని పెట్టుకున్నావు.. సొంత ఊరిలోనే నీకు ఆదరణ లేదని ఇదే తెలియచేసింది.నీ కార్యకర్తలు ఎందుకు రాలేదు అనేది ఇంకా అర్థం కాలేదా.బలివే బ్రిడ్జి ..ప్రపోజల్ చేసింది ఎవరు? మేము. పూర్తి చేసింది ఎవరు? మేము..

పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్ కోసం డిల్లీ వెళ్ళావా? ఎమ్మెల్యేగా నువ్వు వెళ్ళి సెంట్రల్ గవర్నమెంట్ అనుమతి..తెచ్చావా.. చెప్పుకోవటానికి కూడా అర్థం ఉండాలిగా అని ప్రశ్నించారు.రేపు మళ్ళీ బ్యాగ్ సర్దుకుని పోతావ్. ఈ 4రోజులు నీకు మీడియా కవరేజ్ కావాలి కాబట్టి..హడావిడి సృష్టించి వెళ్ళిపోతావునువ్వు చేస్తున్న అలజడలు , కుట్రలు జనం చూస్తూనే ఉన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తాం, అలజడలు సృష్టిస్తామంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని అన్నారు.